


## ఆర్టీసీ సమ్మెకు బీఆర్ఎస్ పార్టీ మద్దతు.

### ప్రభుత్వం దిగి రాక పోతే

### పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని హెచ్చరిక .

సంగారెడ్డి ప్రతినిధి ఏప్రిల్ ( ప్రజా కలం): సంగారెడ్డి జిల్లా లోని జహీరాబాద్ ఆర్టీసీ డిపో వద్ద తమ సమస్యల పరిష్కారానికి సమ్మె చేస్తున్న ఆర్టీసీ కార్మికులకు మద్దతు తెలిపిన ఎమ్మెల్యే మాణిక్ రావు ఈ సందర్భంగా మాట్లాడుతూ రెండు సంవత్సరాలు అయ్యింది . కార్మికులు రెండున్నర ఏళ్లుగా ఓపిక పట్టి ఈరోజు సమ్మెకు దిగాల్సి వచ్చింది. ప్రభుత్వంలో ఉన్న పొన్నం ప్రభాకర్ ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారు. ఆర్టీసీ కార్మికుల వెంటనే ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలనే పేరు చేర్చాలి ఆర్టీసీ ప్రైవేటు పరిస్థితి వచ్చింది. హైదరాబాద్ లో ఆర్టీసీ ప్రైవేట్ చేస్తారట, మహాలక్ష్మి వచ్చిన తర్వాత డ్రైవర్, కండక్టర్ల మీద ఒత్తిడి పెరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్టీసీ ఉసురుపోసుకుంటుంది. గతంలో ఆర్టీసీ 200 కోట్ల చెక్కు ఇస్తే దానికి దిక్కు లేదు రేవంత్ ఇచ్చిన చెక్ ఇప్పటికి చెల్లలేద, మేం గతంలో ఇచ్చిన బస్సులే జెండా ఊపి ప్రారంభిస్తున్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్వీస్ అయిపోయిన బస్సులు తీసివేసి కొత్త బస్సులు తేవాలని డిమాండ్.

## రాయవరం ఎంపీపీఎస్ పాఠశాలలో ఘనంగా ఫేర్‌వెల్ డే వేడుకలు

గజ్వేల్ నియోజకవర్గం 23 ఏప్రిల్ 2026 ( ప్రజా కలం ప్రతినిధి )

గజ్వేల్ నియోజకవర్గం రాయవరం ఎంపీపీఎస్ పాఠశాలలో ఫేర్‌వెల్ డే వేడుకలు ఎంతో ఘనంగా నిర్వహించబడినాయి. ఈ




కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు,పాటలు మరియు వినోదాత్మక ప్రదర్శనలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ బూడిద రమేష్ ముఖ్య అతిథిగా హాజరై,విద్యార్థులను ఉత్సాహపరిచారు. వారు మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంలో ముఖ్యపాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు కూడా విద్యార్థులను ప్రోత్సహిస్తూ,వారి ప్రతిభను అభినందించారు. ఈ వేడుకలో పాల్గొన్న ప్రతి విద్యార్థి ఆనందంతో నిండిపోయి,ఈ రోజు వారికి ఒక మధురమైన జ్ఞాపకంగా నిలిచింది. ఈ కార్యక్రమం పాఠశాలలో ఐక్యత,సృజనాత్మకత మరియు ఆనందాన్ని పెంపొందించే విధంగా విజయవంతంగా ముగిసింది.

## ట్రాఫిక్ లో పడిపోయిన మొబైల్ ఫోన్

### సీటీసీ వద్ద గుర్తింపు, బాధితుడికి అప్పగింత

### ట్రాఫిక్ పోలీసు అంకితభావంకు ఏసీపీ సన్మానం

కంటోన్మెంట్:ఏప్రిల్ 23: ప్రజా కలం ప్రతినిధి

పోగొట్టుకున్న మొబైల్ ఫోన్‌ను గంటల వ్యవధిలోనే గుర్తించి యజమానికి అప్పగించడంతో తిరుమలగిరి డివిజన్ ట్రాఫిక్ పోలీసులు తమ నిజాయితీని చాటుకున్నారని ట్రాఫిక్ ఏసీపీ శంకర్ రాజు ప్రసంశించారు. మల్లాపూర్‌కు చెందిన శ్రీ చైతన్య గురువారం మధ్యాహ్నం బ్రూక్ బాండ్ సిగ్నల్ సమీపంలో తన మొబైల్ ఫోన్‌ను పోగొట్టుకున్నట్లు పోలీస్ కు ఫిర్యాదు చేయగా, బాధితుడి ఫిర్యాదుతో తక్షణమే స్పందించిన పోలీస్ సిబ్బంది సిటిఓ జంక్షన్ వద్ద ఫోన్‌ను గుర్తించి స్వాధీనం చేసుకున్నారని వెల్లడించారు. విధి నిర్వహణలో అంకితభావం ప్రదర్శించి ఫోన్‌ను రికవరీ చేసిన పీసీ తోట సురేష్, హెచ్‌జీ మునీందర్ కుమార్‌లను ట్రాఫిక్ ఏసీపీ జి. శంకర్ రాజు శాలువతో అభినందించారు. నిబద్ధతతో పనిచేసిన పీసీ సురేష్‌ను ఆయన సత్కరించారు.




# మేడే వారోత్సవాలను జయప్రదం చేయండి.

### - చికాగో అమరవీరుల స్ఫూర్తితో విజయవంతం చేయాలి..

### -సంగారెడ్డి జిల్లా సిఐటీయు నాయకుల పిలుపు .

సంగారెడ్డి ప్రతినిధి ఏప్రిల్ 23( ప్రజా కలం):

ప్రాణ త్యాగాలతో సాధించుకున్న కార్మిక చట్టాలను కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా, మేడే వారోత్సవాలను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి సాయిలు కార్మికులకు పిలుపునిచ్చారు.. గురువారం సీఐటీయూ సంగారెడ్డి ముఖ్య కార్యకర్తల సమావేశం స్థానిక సుందరయ్య భవన్లో నిర్వహించడం జరిగింది ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరైనారు.

ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి సాయిలు మాట్లాడుతూలి 140 ఏళ్ల క్రితం చికాగో నగరంలో 8 గంటల పని దినం కోసం కార్మికులు చేసిన పోరాటం ప్రపంచ కార్మిక వర్గానికి దిక్సూచిగా నిలిచిందని గుర్తు చేశారు. ఆనాడు కార్మికులు చిందించిన రక్తం ఫలితంగానే 8 గంటల పని విధానం, సెలవు సౌకర్యాలు మరియు కనీస వేతన చట్టాలు ఏర్పడ్డాయని తెలియజేశారు.ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దు చేసి, వాటిని కార్పొరేట్ అనుకూల 4'లేబర్ కోడ్‌లు'గా మార్చడం కార్మిక వర్గానికి పెను ప్రమాదమని హెచ్చరించారు. 8 గంటల పని దినాన్ని 12 గంటలకు పెంచే వెసులుబాటును ఈ కోడ్‌లు కల్పిస్తున్నాయని మండిపడ్డారు.

రాజ్యాంగం కల్పించిన సంఘటితమయ్యే హక్కు, నిరసన హక్కు, సంఘం పెట్టుకునే హక్కును, సమ్మె చేసే అధికారాన్ని కాపాడాల్సిన ప్రభుత్వాలు యాజమాన్య భద్రత కవచాలుగా మారడం శోచనియం అన్నారు. సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి యాదగిరి మాట్లాడుతూలి లేబర్ కోడ్స్ అమలవుతున్న నేపథ్యంలో దేశంలో పెరిగిన ద్రవ్యల్గణం, ఇండ్ల అద్దెలు,ఆహార ధరలు, పిల్లల చదువులు, వైద్యం ఖర్చులు కార్మికులకు మోయలేని భారాలైన నేపథ్యంలో కార్మికుల సంఘటితమై తమ బ్రతుకులు మార్చుకోవడం కొసం ఈ మేడే ను ఉద్యమంగా వాడవాడలా గ్రామ గ్రామాన, పట్టణాలలో వాడవాడనా పెద్ద ఎత్తున కార్మికులను సమీకరించి మే డే జెండాలను ఎగురవేసి పోరాట స్ఫూర్తిని







పెంపొందించాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలోసీఐటీయూ నాయకులు సదానందం శ్రీనివాస్ లక్ష్మణ్ యాదయ్య నర్సింలు రాజేష్ గౌతమ్ సుగుణ నరసమ్మ వీరవాని లక్ష్మీ సంగీత మంజుల మల్లమ్మ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారులి.



## ఎండలో ఎమ్మెల్యే, ఏసీ గదుల్లో బోర్డు అధికారులు

కంటోన్మెంట్: ఏప్రిల్ 23: ప్రజా కలం ప్రతినిధి

మండుటెండలను సైతం లెక్క చేయకుండా ప్రజా సమస్య పై ఎమ్మెల్యే శ్రీగణేష్ ఆరా తీస్తుంటే.. కంటోన్మెంట్ అధికారులు మాత్రం తమకేం పట్టనట్లు వ్యవహరి స్తున్నారు. కంటోన్మెంట్ నియోజక వర్గం రసూల్ పుర రెండో వార్డులో ని శ్రీలంక బస్తీ లో పర్యటించి స్థానికులు సమస్య లను తెలుసుకున్నారు. తాగునీరు,మురుగునీరు, రోడ్లు వీధి దీపాలు వంటి సమస్యలను తెలుసుకున్న ఆయన 45 రోజుల్లో పరిష్కారం చేస్తాని హామీ ఇచ్చారు. ఈ పర్యటనలో పోలీసులు, విద్యుత్ శాఖ అధికారులు పాల్గొన్నారు. కానీ బోర్డు కు చెందిన ఏ ఒక్క అధికారి ఈ పర్యటన లో ఎక్కడ కనిపించలేదు. కేవలం సెన్సెస్ అంటూ సాకులు చెపుతున్నారు.

కొద్దిమందికి మాత్రమే ఈ సెన్సెస్ పని భారం ఉన్నాదా? లేక బోర్డు లో పని చేస్తున్న ప్రతి అధికారి ఉ ద్యోగి పై ఉన్నదా అన్నది మాత్రము సీఈఓ సమాధానం చెప్పాల్సి ఉ న్నది. స్థానిక ఎమ్మెల్యే పర్యతీస్తుంటే ఈ అధికారులు మాత్రం ఏసీ గదుల్లో సేద తీరుతున్నారు. ప్రజల పన్నులతో జీతాలు అందుకునే బోర్డు అధికారులు ప్రజలు సమస్య ను పక్కన పెట్టేస్తున్నారు అని చెప్పక తప్పదు..

## రైతులకు మద్దతు ధర అందించడమే లక్ష్యం..

### - కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి.

### - మండల ప్రత్యేక అధికారి బాబునాయక్.

సిద్దిపేట ప్రజాకలం ఏప్రిల్ 23.

రైతులు పండించిన వరి ధాన్యాన్ని గ్రామాల వారీగా ఏర్పాటు చేసిన ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధర పొందాలని మండల ప్రత్యేక అధికారి బాబునాయక్, ఎంపీడీవో శ్రీనివాస్, ఏపీఎం యాదగిరి సూచించారు. గురువారం రాయపోల్ మండలంలోని రాయపోల్, రామారం, గొల్లపల్లి, రాంసాగర్, టెంకంపేట, లింగారెడ్డిపల్లి, అనాజీపూర్, మంతూర్, తిమ్మక్‌పల్లి, చిన్నమాసాన్‌పల్లి, కొత్తపల్లి, ఎల్కల్ తదితర గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులను ఆదుకునేందుకు గ్రామాల వారీగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి వరి ధాన్యం కొనుగోలు చేస్తున్నదన్నారు. రైతులు దళారులను నమ్మి తక్కువ ధరకు ధాన్యం విక్రయించి మోసపోవద్దని హెచ్చరించారు. ఐకేపీ, పీఏసీఎస్ ఆధ్వర్యంలో కేంద్రాలు నిర్వహిస్తున్నందున రైతులు వాటిని వినియోగించుకోవాలని కోరారు.

మండల పరిధిలో మొత్తం 17 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. యాసంగి సీజన్‌లో రైతులు పండించిన వరి ధాన్యాన్ని చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, ఎవరూ ఆందోళన చెందవద్దన్నారు. కోత పూర్తయ్యిన వెంటనే ధాన్యాన్ని పొలాల వద్ద ఆరబెట్టి తేమశాతం తగ్గిన తర్వాత కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు.



ధాన్యం తూకం వేస్తున్న సమయంలో ఒక బస్తాకు 41 కిలోలు మాత్రమే తీసుకోవాలని, అధికంగా తూకం వేస్తే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఏ గ్రేడ్ వరికి రూ.2,389, బి గ్రేడ్ వరికి రూ.2,369 మద్దతు ధర ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. అదనంగా సన్నరకం వరి ధాన్యానికి క్వింటాల్‌కు రూ.500 బోనస్ అందజేస్తున్నట్లు తెలిపారు.

రైతులు అధైర్యపడవద్దని, పండించిన మొత్తం ధాన్యం కొనుగోలు అయ్యే వరకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.


ఈ కార్యక్రమంలో ఏవో నరేష్, ఎంపీవో శివకుమార్, సర్పంచులు మాసంపల్లి రాజు, సత్తు అశోక్ రెడ్డి, సీసీలు నాగరాజు, కుమార్, రోజా, అంజమ్మ, కాంగ్రెస్ నాయకులు కిష్టారెడ్డి, తిరుపతి రెడ్డి, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పేదల సొంతింటి కలను సాకారం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం.

### రాంసాగర్‌లో ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవంలో చెరుకు శ్రీనివాస్ రెడ్డి.

సిద్దిపేట ప్రజాకలం ఏప్రిల్ 23.

పేదల సొంతింటి కలను నెరవేర్చడమే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం రాయపోల్ మండలం రాంసాగర్ గ్రామంలో రాచమల్ల సత్యనారాయణ, కిచ్చిగారి నవనీత, జక్కుల నాగలక్ష్మి లబ్ధిదారుల నూతన ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పేదలకు సొంత ఇల్లు కలగడం జీవితంలో గొప్ప మైలురాయిగా అభివర్ణించారు. గృహహీనుల సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి గృహసౌకర్యం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని, ఎవరూ ఇల్లు లేకుండా ఉండకూడదన్నదే ప్రభుత్వ సంకల్పమని పేర్కొన్నారు. ఇళ్ల నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించడంతో పాటు, లబ్ధిదారులు సకాలంలో ఇళ్లను పూర్తి చేసుకునేలా అధికారులు సహకరించాలని సూచించారు. గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతం కావాలని, ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు.



అనంతరం నూతన వడ్ల నూరిపూడి యంత్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జి మహమ్మద్ అసోసిద్దిన్, ఏఎంసీ చైర్మన్ గొల్లపల్లి కనకయ్య, జిల్లా ఉపాధ్యక్షులు పల్పనూరి ప్రభాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తప్పటి సుధాకర్, రామారం సర్పంచ్ స్వామి, పుర్ర నర్సింలు, దుర్గాప్రసాద్, గోపాల్, ఇక్బాల్, ఎల్లం,రామకృష్ణ, సురేష్, పోచయ్య, దుర్గయ్య, యాదిరెడ్డి, స్వామి, నర్సింగరావు, యూసుఫ్, మహిపాల్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## తేమ శాతం వచ్చిన తర్వాతే వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలి.

### సిద్దిపేట జిల్లా కలెక్టర్ కె.హైమావతి.



సిద్దిపేట ప్రజాకలం ఏప్రిల్ 23.


జిల్లాలో రైతులు వరి ధాన్యాన్ని వ్యవసాయ క్షేత్రాల వద్ద పూర్తిగా ఆరబెట్టి తేమ శాతం వచ్చిన తర్వాతనే ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి విజ్ఞప్తి చేశారు. గురువారం నంగునూరు మండలం పాలమాకుల, చిన్నకోడూర్ మండలం గోనెపల్లి, పెద్దకోడూరు గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరి ధాన్య కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రైతులు వరి కోత పూర్తయ్యాక వెంటనే కొనుగోలు కేంద్రాలకు తీసుకురాకుండా, పొలాల వద్దనే తగినంతగా ఆరబెట్టి తేమ శాతం తగ్గిన తర్వాత తీసుకురావాలని సూచించారు. అలాగే కొనుగోలు కేంద్రాల సిబ్బంది వివరాలు ప్రతి రైతుకు చేరేలా గ్రామాల్లో ప్రచారం నిర్వహించాలని అధికారులకు ఆదేశించారు.

కొనుగోలు కేంద్రాల్లో గన్ని బ్యాగులు, తేమ శాతం కొలిచే యంత్రాలు, కంతాలు, పాడి క్లీనర్లు, వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని తాగునీటి సౌకర్యం, అకాల వర్షాల నుంచి ధాన్యాన్ని రక్షించేందుకు టార్పాలిన్ షీట్లు సిద్ధంగా ఉంచాలని తెలిపారు. తేమ శాతం పరిశీలించి వెంటనే లోడింగ్ జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

కేంద్రాలకు కేటాయించిన మిల్లుల్లో ధాన్యం దిగుమతిలో ఎలాంటి జాప్యం లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. అకాల వర్షాల అవకాశం ఉన్నందున రాత్రి వేళల్లో ధాన్యంపై తప్పనిసరిగా టార్పాలిన్ కవర్లు కప్పి ఉంచాలని రైతులకు సూచించారు.

## ఉస్మాన్ నగర్ టీజీఐఐసీ వేలంలో 10.09 ఎకరాల భూమిని దక్కించుకున్న రాజపుష్ప

హైదరాబాద్, 23 ఏప్రిల్ 2026 : ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ రాజపుష్ప, ఉస్మాన్ నగర్‌లో తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ (TGIIC) నిర్వహించిన భూ వేలంలో 10.09 ఎకరాల విస్తీర్ణం కలిగిన ప్లాట్ నంబర్ 1ను విజయవంతంగా దక్కించుకుంది. ఈ వేలంలో ప్లాట్ నంబర్ 1, 6తో పాటు పలు భూములను అమ్మకానికి ఉంచగా, ప్లాట్ 1ను రాజపుష్ప దక్కించుకుంది. ఈ స్థలం కంపెనీకి చెందిన ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ 'రాజపుష్ప లైఫ్ స్టైల్ సిటీ'కి ఆనుకునే ఉంది.




400 ఎకరాలకు పైగా విస్తీర్ణంలో నిర్మిస్తున్న ఈ భారీ ఇంటిగ్రేటెడ్ టౌన్‌షిప్ పక్కనే కొత్త స్థలాన్ని సొంతం చేసుకోవడం ద్వారా, ఈ ప్రాంతంలో తన అభివృద్ధి ప్రణాళికలను రాజపుష్ప మరింత బలోపేతం చేసింది. తాజా పరిణామంపై రాజపుష్ప రెసిడెన్షియల్ విభాగానికి నేతృత్వం వహిస్తున్న ఆ సంస్థ డైరెక్టర్ భరత్ రాజ్ రెడ్డి మాట్లాడుతూ: "ఈ భూమి మా 400 ఎకరాలకు పైగా విస్తీర్ణంలో ఉన్న టౌన్‌షిప్‌కు ఒక ముఖ్యమైన ముఖద్వారంగా నిలుస్తుంది. మేము ఇక్కడ ఒక ప్రీమియం రిటైల్ మాల్ మరియు గేటెడ్ రెసిడెన్షియల్ కమ్యూనిటీతో కూడిన మిక్స్‌డ్-యూజ్ డెవలప్‌మెంట్‌ను ప్లాన్ చేస్తున్నాము. ఇది రాజపుష్ప లైఫ్ స్టైల్ సిటీ యొక్క మొత్తం ఎకోసిస్టమ్‌ను మరింత మెరుగుపరుస్తుంది." అని పేర్కొన్నారు. ఈ స్థలం మొత్తం విలువ సుమారు 517 కోట్లు కాగా, అంటే ఎకరానికి దాదాపు రూ.51.25 కోట్లు వెచ్చించారు. హైదరాబాద్‌లో భారీ స్థాయి ఇంటిగ్రేటెడ్ లైఫ్‌స్టైల్ గమ్యస్థానాలను నిర్మించాలనే రాజపుష్ప నిబద్ధతలో ఈ కొనుగోలు మరో కీలక అడుగు.



# దళారులను నమ్మి మోసపోవొద్దు

### మంతూర్ సర్పంచ్ పర్వేజ్.

సిద్దిపేట ప్రజాకలం ఏప్రిల్ 23.

సిద్దిపేట జిల్లా రాయపోల్ మండల పరిధిలోని మంతూర్ గ్రామంలో యాసంగి వడ్ల కొనుగోలు కేంద్రాన్ని సర్పంచ్ పర్వేజ్ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బంధారం సంతోష్, వార్డ్ సభ్యులు దయ్యాల పోచయ్య, పడిగే రవీందర్, పడిగే షామల్, సెక్రటరీ మాషుమ్ అలీ, సీఏ నరేందర్, ప్రభాకర్ రెడ్డి, నర్సారెడ్డి, పడిగే రాజు, బంధారం ప్రభాకర్, నర్సింహారెడ్డి, లక్ష్మారెడ్డి, హమాలీ సంఘం నాయకులు ఇస్తారీ రాజయ్య, హమ్మద్, గ్రామ మరియు మండల స్థాయి అధికారులు, రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ పర్వేజ్ మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు. ప్రభుత్వం ప్రతి గింజను కొనుగోలు చేస్తుందని తెలిపారు. అకాల వర్షాల కారణంగా రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సంబంధిత అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. రైతులు వడ్లను పొలాల వద్ద పూర్తిగా ఎండబెట్టిన తరువాతనే కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని, అలాగే వేసవి తాపానికి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.



# జనం మెచ్చిన జగ్గారెడ్డి.


## పేపర్ బాయ్ ల పై పెద్ద మనస్సు.

- సంగారెడ్డి పట్టణం లోని 27 మంది పేపర్ బాయ్స్ కు సైకిళ్ళు పంపిణీ చేసిన జగ్గారెడ్డి.
- సంగారెడ్డి, మల్కాపూర్ లలో వివిధ పత్రికలకు పేపర్ బాయ్ లుగా పనిచేస్తూ ఉపాధి పొందుతున్న 27 మంది బాలురు.
- పేపర్ వేయడానికి తమకు సైకిళ్ళు కావాలని జగ్గారెడ్డి కార్యాలయాన్ని సంప్రదించిన బాలురు.
- గురువారం 27 మంది కి సైకిళ్ళు పంపిణీ చేసిన జగ్గారెడ్డి.

సంగారెడ్డి ప్రతినిధి ఏప్రిల్ 23( ప్రజా కలం):

చదువుకుంటూ పేపర్ వేసి ఉపాధి పొందుతున్న వారు కొందరైతే, చదువు మానేసి ఉపాధి పొందుతున్న వారు మరికొందరు చదువు మధ్యలో మానేసిన వారికి ఇంట్రెస్ట్ ఉంటే పరిశ్రమల్లో ఉపాధి అవకాశాలు కల్పిస్తానని చెప్పిన జగ్గారెడ్డి పెద్ద మనస్సు చేసుకుని పేపర్ బాయ్ లు అడిగిందే తడువుగా మంచి రేంజర్ సైకిల్స్ పంపిణీ చేశారు. సైకిళ్ళు కావాలని నమోదు చేసుకున్న మరో 500 మంది స్కూల్ విద్యార్థులు. మిగతా వారికి కూడ విడతల వారిగా పంపిణీ చేయాలని సూచించిన కార్యకర్తలకు సూచించారు.

సైకిల్స్ పొందిన పేపర్ బాయ్ లు ఎంతో ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ప్రతిపక్షంలో ఉంటే ఒక మాట అధికారంలో ఉంటే మరో మాట. మాట్లాడడం తప్పే అంటున్న.. .టీ పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి .

-ఎవరు మాట్లాడిన తప్పే అంటూ మనసులోని మాట చెప్పారు.



సంగారెడ్డి ప్రతినిధి ఏప్రిల్ 23(ప్రజా కలం) : కాంగ్రెస్ అయినా బిఆర్ఎస్ అయినా బిజేపి అయినా రాష్ట్రం లో అయినా కేంద్రం లో అయినా అపోజిషన్ లో ఉన్నప్పుడు ఒక మాట, అధికారం లో ఉన్నప్పుడు మరో ఒక మాట ఎవరు మాట్లాడినా తప్పే అని వారి మనస్సు లోని వెలుబుచ్చారు జగ్గారెడ్డి. ప్రతిపక్షం లో ఉన్నప్పుడు ప్రశ్నించడం, డిమాండ్ చేయడం తప్పేమి కాదన్నారు . అలాగే ప్రతిపక్షం నుండి తిరిగి అధికారం లోకి వచ్చినప్పుడు వాటిని విస్మరించడం ఇది ఏ పార్టీ చేసినా తప్పే అవుతుంది అని అన్నారు .

## అనాథ శరణాలయం నిర్మాణానికి విరాళం అందజేసిన సిఐ రవి కుమార్

గజ్వేల్:23 ఏప్రిల్ 2026 ( ప్రజా కలం ప్రతినిధి)

గజ్వేల్ లో నేను సైతం రండి సమాజానికి సేవ చేద్దాం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్మించే అనాథ ఆశ్రమ భవనం నిర్మాణానికి గజ్వేల్ సీఐ రవికుమార్ 10000 రూపాయలు విరాళం అందజేశారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ సర్దార్ పంజాల వెంకట్ గౌడ్ నిరుపేదల కోసం అనాథ శరణాలయం తన సొంత స్థలంలో నిర్మించాలని ఆలోచన అభినందనీయమని అన్నారు, అనంతరం ట్రస్ట్ చైర్మన్ సర్దార్ పంజాల వెంకట్ గౌడ్ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో, ప్రజా సేవలో ఎల్లప్పుడూ ముందు ఉంటూ, మంచి గుర్తింపు తెచ్చుకున్న గజ్వేల్ సీఐ రవికుమార్ నేను సైతం రండి సమాజానికి సేవ చేద్దాం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్మించబోతున్న అనాథ శరణాలయానికి పదివేల రూపాయల విరాళం అందజేసిన తన గొప్ప మనసును చాటుకున్నారని, అన్నారు,



# విద్యార్థుల సమగ్ర అభివృద్ధే లక్ష్యం

### తల్లిదండ్రుల భాగస్వామ్యం కీలకం: జిల్లా కలెక్టర్ ప్రావీణ్య.




సంగారెడ్డి, ప్రతినిధి ఏప్రిల్ 23( ప్రజా కలం):

పిల్లల చదువు పై తల్లిదండ్రులు శ్రద్ధ తీసుకున్నప్పుడే వారి భవిష్యత్తు బాగుంటుందని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య పేర్కొన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా జరుగుతున్న సంక్షేమ వారోత్సవాల సందర్భంగా సంగారెడ్డి లో గల మహాత్మ జ్యోతిబా పూలే తెలంగాణ బీసీ సంక్షేమ గురుకుల పాఠశాల జోగిపేట (బాలికలు)లో గురువారం నిర్వహించిన తల్లిదండ్రుల సమావేశానికి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల పరిసరాలను పరిశీలించి, తరగతి గదులను సందర్శించి విద్యార్థులతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి విద్యా ప్రగతి, సౌకర్యాలపై వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో తల్లిదండ్రుల పాత్ర అత్యంత కీలకమని, పిల్లల చదువుపై నిరంతరం శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. పాఠశాల అభివృద్ధికి తల్లిదండ్రులు తమ సూచనలు, సలహాలు అందించాలని, సమస్యలు ఉన్నపక్షంలో వెంటనే ఉపాధ్యాయుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. అవసరమైతే కంప్లైంట్ బాక్సులు ఏర్పాటు చేసి, విద్యార్థులు మరియు తల్లిదండ్రుల సమస్యలను స్వీకరించి పరిష్కరించే చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఇంగ్లీష్ భాషలో నైపుణ్యం పెంపొందించేందుకు హాస్టల్లో ప్రతిరోజు ఒక గంటపాటు ఇంగ్లీష్‌లోనే మాట్లాడే విధానాన్ని అమలు చేయాలని ప్రిన్సిపల్ మరియు ఉపాధ్యాయులకు ఆదేశించారు. ప్రతి విద్యార్థి సామర్థ్యాన్ని గుర్తించి, వారు బలహీనంగా ఉన్న సబ్జెక్టులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టడంతో పాటు, ఆసక్తి ఉన్న రంగాలలో ప్రోత్సహించాలని సూచించారు. ప్రభుత్వం సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థులకు అవసరమైన అన్ని వసతులను సమకూరుస్తోందని, పాఠ్యపుస్తకాలు, యూనిఫారాలు అందించడంతో పాటు నాణ్యమైన విద్య, పౌష్టికాహారం అందిస్తున్నామని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు రెగ్యులర్ హెల్త్ చెకప్‌లు నిర్వహిస్తున్నట్లు వివరించారు. వసతి గృహాలలో అందిస్తున్న సౌకర్యాలపై కూడా తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ప్రతి నెల నిర్వహించే పేరెంట్స్ మీటింగ్‌కు తల్లిదండ్రులు హాజరై, పిల్లలతో కలిసి ఒక పూట భోజనం చేసేలా అన్ని వసతి గృహాలకు ఆదేశాలు జారీ చేయనున్నట్లు వెల్లడించారు. విద్యార్థులలో పెరుగుతున్న మానసిక, భావోద్వేగ సమస్యలను దృష్టిలో ఉంచుకుని తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు కలిసి వారికి మానసిక ధైర్యం అందించాలని సూచించారు. విద్యార్థులు తమ ఆసక్తి ఉన్న సబ్జెక్టులను ఎంపిక చేసుకుని, తమ ప్రతిభను మెరుగుపరుచుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని కలెక్టర్ ప్రోత్సహించారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు కూడా తమ అభిప్రాయాలను వ్యక్తపరిచి, సంక్షేమ వసతి గృహాలలో అందుతున్న నాణ్యమైన విద్య, పౌష్టికాహారం, ఇతర సౌకర్యాలపై సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం 2025-26 విద్యాసంవత్సరంలో 5, 6, 7, 8, 9 తరగతుల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.

ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ అధికారి జగదీష్, ప్రిన్సిపాల్ రజని, అసిస్టెంట్ ప్రిన్సిపాల్ స్రవంతి, డిప్యూటీ వార్డెన్ జ్యోతి, తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల దీక్షా దినం మే డే జయప్రదం చేద్దాం

## ప్రతి గ్రామంలో ఎర్రజెండాను ఎత్తుదాం
## సోషలిజం ద్వారానే ప్రజా సమస్యలు పరిష్కారం
## సిఐటియు సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య




గజ్వేల్:23 ఏప్రిల్ 2026 ( ప్రజా కలం ప్రతినిధి )

అంతర్జాతీయ కార్మికుల హక్కుల దీక్ష దినం మే 1న మే డే ను జయప్రదం చేయాలని, గ్రామ గ్రామాన ఎర్రజెండా ఎగరేయాలని సిఐటియు సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య పిలుపునిచ్చారు. పని గంటల తగ్గింపు కోసం పోరాటంలో పుట్టిన జెండా ఎర్రజెండా అని శ్రమజీవులు ఉన్నంతకాలం ఎర్రజెండా ఉంటుందని అన్నారు. నేడు అంతర్జాతీయంగా పెట్టుబడిదారులు తమ యొక్క లాభాలను పెంచుకుంటూ కార్మికులను తీవ్రమైన శ్రమదోపిడికి గురి చేయడం జరుగుతుంది అని అన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కంపెనీలకు, దోపిడి శక్తులకు అనుకూలంగా కార్మిక చట్టాలను రద్దుచేసి లేబర్ కోడ్ లను తెచ్చిందని అన్నారు. ఆధునిక సమాజంలో పరిశ్రమల కార్మికులతో పాటు ప్రభుత్వ రంగంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ ఉద్యోగులు మున్సిపల్, గ్రామపంచాయతీ, అంగన్వాడీ, ఆశా, మధ్యాహ్న భోజనం, ఐ కే పి సి ఏ లు, ఆర్ పి లు, అసంఘటితరంగా కార్మికులు భవన నిర్మాణం, హమాలీ ప్రైవేట్ ట్రాన్స్పోర్ట్ తదితర రంగాల కార్మికులు శ్రమదోపిడి ఊరవుతున్నారని అన్నారు ఉపాధి భద్రత, ఆరోగ్య బీమా, రిటైర్మెంట్ సౌకర్యాలు లేవని అన్నారు. రైతులకు సబ్సిడీలు తొలగించడం, కనీస మద్దతు ధర ఇవ్వకపోవడం, ఉపాధి హామీ కార్మికులకు పనిలేకుండా చేయడం, శ్రమకు తగినజీతాలు ఇవ్వకపోవడం జరుగుతుందని అన్నారు. విద్య వైద్యాన్ని ప్రైవేటుపరం చేసి పేదలను దరిద్రులుగా మారుస్తున్నారని అన్నారు. సోషలిజం ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయని కార్మిక హక్కుల కోసం, ప్రత్యామ్నాయ విధానాల కోసం మే డే స్ఫూర్తి తీసుకొని పోరాటం చేయాలని మే డే సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు గ్రామ గ్రామాన జరపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు రంగారెడ్డి, యాదగిరి కనుకయ్య బాబు కనకవ్వ నర్సింలు ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

# దక్షిణ కాశీ వేములవాడలో రాజన్న ఆలయ అభివృద్ధి పనులపై సమీక్ష



రాజన్న సిరిసిల్ల, వేములవాడ, ఏప్రిల్ 23 (ప్రజా కలం ప్రతినిధి): దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధి పనుల పురోగతిపై గురువారం హైదరాబాద్‌లో సమీక్ష సమావేశం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యార్, ఎండోమెంట్ కమిషనర్ హనుమంతరావు, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వేములవాడలో కొనసాగుతున్న ఆలయ అభివృద్ధి, విస్తరణ పనులపై సవివరంగా చర్చించారు. ప్రస్తుత దశలో చేపట్టాల్సిన పనులను గుర్తించి సమగ్ర ప్రణాళికలు సిద్ధం చేయాలని విప్ అధికారులకు సూచించారు. ఇందుకు అనుగుణంగా తగిన ప్రణాళికలను సిద్ధం చేస్తామని అధికారులు తెలిపారు. అలాగే శృంగేరి పీఠం జగద్గురువు విధుశేఖర భారతి స్వామివారిని మరోసారి కలవాలని నిర్ణయించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవతో రాజన్న ఆలయ అభివృద్ధికి ప్రాధాన్యత లభిస్తోందని విప్ తెలిపారు. గతంలో సమ్మక్క-సారక్క జాతర సందర్భంగా సీఎం ఆలయ అభివృద్ధిపై ప్రత్యేకంగా ఆరా తీశారని గుర్తు చేశారు. సీఎం నేతృత్వంలో, దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ సూచనలు, సలహాలతో త్వరలోనే అభివృద్ధి పనులు పూర్తి చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఆలయ ఈవో రమాదేవి, ఆర్ అండ్ బీ అధికారులు, ఆర్కిటెక్టులు, స్థపతులు తదితరులు పాల్గొన్నారు.

# నిరాధార ఆరోపణలపై చర్యలు తీసుకోవాలి

### - రాష్ట్ర జాయింట్ సెక్రటరీ శివ కుమార్




గజ్వేల్ 23 ఏప్రిల్ 2026 (ప్రజా కలం ప్రతినిధి )

సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసిన కబడ్డీ అసోసియేషన్ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ శివకుమార్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మద్ది మహేందర్ రెడ్డి పై కొంతమంది వ్యక్తులు ప్రత్యేకించి మేడ్చల్ జిల్లా కొర్రెముల గ్రామ నివాసి శ్రీకాంత్ చేస్తున్న నిరాధార ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఈ ఆరోపణలు పూర్తిగా అసత్యమని, క్రీడా అభివృద్ధికి కృషి చేస్తున్న నాయకుల ప్రతిష్టను దెబ్బతీయడమే లక్ష్యంగా ఈ ప్రచారం జరుగుతోందని ఆయన పేర్కొన్నారు. మద్ది మహేందర్ రెడ్డి కబడ్డీ క్రీడా అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్నారని, రాష్ట్రంలో క్రీడాకారులకు అనేక అవకాశాలు కల్పించడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. ఇలాంటి వ్యక్తిపై అసత్య ఆరోపణలు చేయడం బాధాకరమని, ఇది క్రీడా వాతావరణాన్ని దెబ్బతీసే చర్య అని అన్నారు. అలాంటి తప్పుడు ఆరోపణలు చేస్తున్న వ్యక్తిపై కఠిన క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కోరారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కూడా విజ్ఞప్తి చేశారు. కబడ్డీ క్రీడను అభివృద్ధి చేయడంలో అసోసియేషన్ ఎప్పటికీ కట్టుబడి ఉంటుందని, యువ ప్రతిభా క్రీడాకారుల సంక్షేమమే తమ ప్రధాన లక్ష్యమని శివ కుమార్ స్పష్టం చేశారు.

## కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు

కూకట్ పల్లి, ఏప్రిల్ 23, ప్రజా కలం ప్రతినిధి:

మేడ్చల్ జిల్లా కలెక్టర్ మనో చౌదరిని మర్యాదపూర్వకంగా కలిసిన అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు. గురువారం కలెక్టరేట్ లోని



ఆయన చాంబర్లో కలిసి సత్కరించారు. జిల్లాలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్లను మంజూరు చేయాలని కోరడం జరిగింది. ఇందుకు స్పందించిన ఆయన జీవో మేరకు తప్పనిసరిగా అర్హులందరికీ అందజేస్తామని తెలిపారు. ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా పారదర్శకంగా జర్నలిస్టులను గుర్తించాలని కోరారు. కార్యక్రమంలో అక్రిడిషన్ కమిటీ సభ్యులు మోతే వెంకట్ రెడ్డి, గడ్డమీది బాలరాజు, రామారావు రవి, , సునీల్, ప్రసాద్, భూపాల్, రాజేష్ రెడ్డి, యూసుఫ్ దిన్, అబుద్ స్వామి, జిల్లా పౌర సంబంధాల అధికారిని స్వర్ణలత మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## బాలికలకు హెచ్‌పీవీ వ్యాక్సిన్

కూకట్ పల్లి, ఏప్రిల్ 23, ప్రజా కలం ప్రతినిధి:

హనుమాన్ నగర్ కమ్యూనిటీ హాల్‌లోని



యూపీహెచ్‌సీ ఆధ్వర్యంలో గురువారం హెచ్‌పీవీ వ్యాక్సిన్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించడంతో పాటు 14 నుండి 15 ఏళ్ల వయస్సు గల బాలికలకు వ్యాక్సిన్ అందజేయడం జరిగింది. గర్భాశయ ముఖ క్యాన్సర్ నివారణలో హెచ్‌పీవీ వ్యాక్సిన్ కీలక పాత్ర పోషిస్తుందని వైద్యులు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని డాక్టర్ ప్రేమ అమృత పర్యవేక్షణలో నిర్వహించగా, ఏఎన్ఎమ్ మంజుల టీకా కార్యక్రమాన్ని సమన్వయం చేశారు. ఆశా కార్యకర్తలు కరుణ, భాగ్యలక్ష్మి, శబిత, రాజేశ్వరి, లక్ష్మీ బాయి, మౌనిక ప్రజలకు వ్యాక్సిన్ ప్రాముఖ్యతపై అవగాహన కల్పించి బాలికలను కార్యక్రమానికి తీసుకువచ్చారు. వైద్య సిబ్బంది బాలికల ఆరోగ్య పరిస్థితిని పరిశీలించి అవసరమైన సూచనలు అందిస్తూ హెచ్‌పీవీ వ్యాక్సిన్‌ను అందజేశారు. భవిష్యత్తులో మహిళల ఆరోగ్య రక్షణ కోసం ఇలాంటి టీకా కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని వైద్య అధికారులు తెలిపారు.

## ఘనంగా జి ఎల్ ఎన్ రెడ్డి జన్మదిన వేడుకలు

కూకట్ పల్లి, ఏప్రిల్ 23, ప్రజా కలం ప్రతినిధి:

కూకట్ పల్లి సీనియర్ నాయకులు గజ్జెల లక్ష్మీనారాయణ రెడ్డి ( జి ఎల్ ఎన్ రెడ్డి) జన్మదిన వేడుకలు అభిమానుల మధ్య ఘనంగా జరిగింది. జన్మదినం సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు, రెడ్డి సంఘం నాయకులు, జిఎల్ అభిమానులతో కలిసి బండి మధుసూదన్ రెడ్డి, ఉపేందర్ రెడ్డి, సూర్య ఉదయం తెలంగాణ ఎడిటర్ భాష, స్థానిక విలేకరులు శ్యామ్ సుందర్, క్రాంతి కుమార్ లతో కలిసి వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేయించి శాలువ తో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంచితనానికి మారు పేరు అయిన జి ఎల్ ఎన్ రెడ్డి ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ రానున్న రోజుల్లో మరింత ఉన్నతమైన స్థాయిలో ఉండాలని, అన్నకు మేము సైతం అంటూ అండగా నిలుస్తామని అన్నారు. ఈ వేడుకల్లో అభిమానులు, పార్టీలకు అతీతంగా నాయకులు పాల్గొన్నారు.



## చట్టసభలలో మహిళల ప్రాధాన్యత పెరగాలి: బిక్షపతి యాదవ్

ప్రజాకలం/కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) భారత చట్టసభల్లో మహిళలకు ప్రాతినిధ్యం వహించడానికి ప్రత్యేక రిజర్వేషన్ ఇవ్వాలని డిమాండ్ దశాబ్దాలుగా వినిపిస్తుంది. గత 75 ఏళ్ల గణతంత్రంలో చట్టసభల్లో మహిళలకు ప్రాతినిధ్యం దాదాపుగా 15% కంటే తక్కువగానే ఉంది. దీనిని దృష్టిలో పెట్టుకొని కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం నారీశక్తి వందన్ అదినీయం ద్వారా చట్టసభలలో మహిళలకు 33% రిజర్వేషన్ లభించాలని దృఢ సంకల్పంతో లోకసభలో మహిళా బిల్లులను ప్రవేశ పెట్టడం జరిగిందని బిజెపి నిజాంపేట్ సర్కిల్ అధ్యక్షుడు బిక్షపతి యాదవ్ పేర్కొన్నారు. ప్రస్తుతం ఉన్న లోకసభ 543 స్థానాల్లో 33 శాతం రిజర్వేషన్ అమలు చేస్తే దాదాపు 181 స్థానాలు మహిళలకు దక్కుతాయని తెలిపారు. దేశవ్యాప్తంగా నియోజకవర్గాల పునర్విభజనలో భాగంగా రాజ్యాంగంలోని 131వ రాజ్యాంగ సవరణ చేయడం ద్వారా లోకసభ స్థానాలను 543 నుండి దాదాపు 850 కు పైగా పెంచాలని ప్రతిపాదనతో కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం రాజ్యాంగ సవరణకు పునుకుంటే కాంగ్రెస్ దాని మిత్రపక్షాలు మహిళా ప్రాధాన్యత మాకు వద్దనే విధంగా దేశం మహిళలను కించపరుస్తూ బిల్లును వ్యతిరేకించడం ద్వారా దేశ మహిళల ఆశలు అడియాసలుగానే మిగిలిపోయాయి. కేంద్ర ప్రభుత్వం ప్రస్తుతమున్న పురుష ప్రతినిధుల సంఖ్యను తగ్గించకుండా అదనపు స్థానాలు కల్పించడం ద్వారా మహిళలను చట్టసభల్లో ప్రాతినిత్యం కల్పించారని వివరించారు. కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని ప్రధాని మోడీ మహిళా బిల్లును ఒక చట్టంగా మహిళా నేతృత్వంలోని అభివృద్ధికి బలమైన పునాదిగా ఉంటుందని లోకసభలో అభివర్ణించినప్పటికీ కాంగ్రెస్ దాని మిత్రపక్షాలు అర్థసత్యాలను చూపిస్తూ బిజెపికి క్రెడిట్ ఎక్కడ వస్తుందని ఉద్దేశంతో బిల్లును వీగిపోయేటట్టు చేశారని, దేశంలోని మహిళ ప్రతినిధులు ముఖ్యంగా మహిళలు అందరూ అర్థం చేసుకున్నారని చట్టసభలలో బడుగు బలహీన వర్గాల మహిళలకు తగిన ప్రాధాన్యం లభించాలంటే బలమైన రాజకీయ ఉద్యమాలు తప్పనిసరి తెలిపారు. ఉద్యమాల్లో మహిళలు చురుకుగా పాల్గొని వారి హక్కులతో పాటు చట్టసభల్లో ప్రాతినిధ్యం కల్పించుకోవడానికి ప్రతి మహిళ ముందుకు రావాలని ఆశిస్తున్నామన్నారు.



### పటాన్‌చెరులో బీఆర్ఎస్ ప్రెస్ మీట్ -

## కాళేశ్వరం తీర్పుపై స్పందన




పటాన్ చేరు ఏప్రిల్ 23 (ప్రజా కలం) ప్రతినిధి

పటాన్‌చెరు నియోజకవర్గం టౌన్ ఇన్స్పెక్షన్ బంగ్లాలో బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ ఆదర్శ్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రెస్ మీట్‌లో, కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై తెలంగాణ హైకోర్టు తాజా తీర్పును ఆయన స్వాగతించారు.

పీసీ ఘోష్ కమిషన్ నివేదికపై హైకోర్టు స్టే విధిస్తూ, ఆ నివేదిక ఆధారంగా ఎలాంటి చర్యలు తీసుకోవద్దని ఆదేశించడం ప్రభుత్వం చేపట్టిన రాజకీయ కక్షసాధింపులకు గట్టి చెంపపెట్టుగా నిలిచిందని అన్నారు ఆ నివేదిక నిజానిజాలను ప్రతిబింబించకుండా రాజకీయ ఉద్దేశాలతో రూపొందించబడిందని విమర్శించారు గత మూడు సంవత్సరాలుగా కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై చేసిన ఆరోపణలు న్యాయస్థానం ముందు బట్టబయలయ్యాయని, రైతులకు నీరు అందించాల్సిన ప్రభుత్వం ప్రాజెక్ట్‌ను నిర్లక్ష్యం చేసి ఇబ్బందులకు గురిచేసిందని పేర్కొన్నారు అదేవిధంగా, ప్రభుత్వం ఆరు గ్యారంటీల అమలుపై దృష్టి సారించాలని, రైతు బంధు, రైతు భీమా పథకాలను సమర్థంగా కొనసాగించాలని ఆయన సూచించారు. అలాగే ప్రజాపాలనపై దృష్టి పెట్టాలని, ఆర్టీసీ సమ్మె కారణంగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, తెలంగాణలో అవసరమైన అన్ని ప్రాంతాల్లో మక్కల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఇకనైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజకీయాలు పక్కనపెట్టి రైతులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ ఆదర్శ్ రెడ్డి పటాన్‌చెరు మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ పటాన్‌చెరు మాజీ జెడ్పీటీసీ శ్రీకాంత్ గౌడ్ జిన్నారం మాజీ జెడ్పీటీసీ కొలాను బాల్‌రెడ్డి రామచంద్రాపురం మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య యాదవ్ కౌన్సిలర్లు నవీన్ కుమార్, సురేష్, సతీష్, రవీందర్, మాజీ కౌన్సిలర్ రవీందర్ రెడ్డి, బీఆర్ఎస్ యువ నాయకులు పృథ్వీరాజ్, మాణిక్ యాదవ్, బీఆర్ఎస్ సర్కిల్ ప్రెసిడెంట్ పరమేష్ యాదవ్, డివిజన్ ప్రెసిడెంట్ బూన్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ప్రకాశ్ చారి, జగన్నాథ్ రెడ్డి, గణేష్, మాజీ సర్పంచ్ ఖాదిర్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళల భద్రత సామాజిక బాధ్యత పరిశోధనాంశాలను వివరించిన సైకాలజీ అధ్యాపకురాలు డాక్టర్ అఫ్రిన్ వసీం



పటాన్ చేరు ఏప్రిల్ 23 (ప్రజా కలం) ప్రతినిధి

మహిళలు భయం లేకుండా స్వేచ్ఛగా జీవించగల వాతావరణాన్ని సృష్టించడానికి సామూహికంగా బాధ్యత వహించాలని గీతంలోని అప్లైడ్ సైకాలజీ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ అఫ్రీన్ వసీం అభిప్రాయపడ్డారు. గీతం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ (జీఎస్ హెచ్ఎస్) 'పరిశోధన చర్చల' శ్రేణిలో భాగంగా ఐదవ సెమినార్ ను గురువారం నిర్వహించింది భయంలో జీవించడం భారతదేశంలోని మహిళలపై లైంగిక హింస ముప్పు యొక్క మానసిక ప్రభావం' అనే శీర్షికతో జరిగిన ఈ ఉపన్యాసం, లైంగిక హింస యొక్క నిరంతర ముప్పు కారణంగా మహిళలు మోస్తున్న, విస్తృతంగా వ్యాపించి ఉన్న, తరచుగా విస్మరించబడే మానసిక భారాన్ని పరిశీలించింది. ఈ భయం వారి మానసిక ఆరోగ్యాన్ని, ప్రవర్తనను, రోజువారీ నిర్ణయాలను ఎలా ప్రభావితం చేస్తుందో డాక్టర్ వసీం వివరించారు అంతర్జాతీయంగా ఖ్యాతి గడించిన అనాలిసిస్ ఆఫ్ సోషల్ ఇష్యూస్ అండ్ పబ్లిక్ పాలసీ (వైలీ) జర్నల్ లో ప్రచురితమైన ఆమె పరిశోధన, అందులోని ప్రధాన అంశాలను డాక్టర్ వసీం వివరించారు.

అనుభవపూర్వక పరిశోధనల ఆధారంగా సమాజంలో లోతుగా పాతుకుపోయిన, ఈ సవాళ్లను పరిష్కరించడానికి మరింత అవగాహన, విధానపరమైన జోక్యం, బలమైన సహాయక వ్యవస్థల ఆవశ్యకతను ఆమె నొక్కి చెప్పారు భయం యొక్క పటం గా వర్ణించిన ఆరు కీలక అంశాలను డాక్టర్ వసీం సమర్పించారు. బహిరంగ ప్రదేశాలలో నిరంతర అతి జాగరూకత, మారిన జీవన విధానాలు–పరిమితమైన చలనశీలత, మహిళలు అవలంబించే సర్దుబాటు పద్ధతులు, ఆందోళన–భావోద్వేగ అలసట వంటి మానసిక ప్రభావాలు, రక్షణ పేరుతో కుటుంబం విధించే ఆంక్షలు వ్యవస్థాగత మార్పు కోసం పెరుగుతున్న డిమాండ్లతో పాటు శారీరక హింస లేకపోయినా భయమే నిజమైన హానిని కలిగించగలదని ఆమె అభిప్రాయపడ్డారు అర్థవంతమైన సంస్కరణల కోసం పిలుపునిస్తూ సకాలంలో న్యాయం, బలమైన చట్ట అమలు, సహాయక కుటుంబ వాతావరణం, బాధితులను నిందించే వైఖరులను సవాలు చేసే సాంస్కృతిక మార్పు యొక్క ఆవశ్యకతను డాక్టర్ వసీం నొక్కి చెప్పారు. న్యాయమైన సమాజానికి మహిళల భద్రతను నిర్ధారించడం ప్రాథమికమని స్పష్టీకరిస్తూ ఆమె తన ఉపన్యాసాన్ని ముగించారు

జీఎస్ హెచ్ఎస్ సంస్థాగత పరిశోధన కమిటీ నిర్వహించిన ఈ చర్చాగోష్ఠిలో అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు చురుకుగా పాల్గొన్నారు. సమకాలీన భారతదేశంలో లింగం, భద్రత, మానసిక శ్రేయస్సుపై విమర్శనాత్మక ఆలోచనను ప్రోత్సహిస్తూ, ఆసక్తికరమైన చర్చతో ఈ సమావేశం ముగిసింది.

## బస్సులు నడిపేందుకు డ్రైవర్లు కావలెను

### - బాన్సువాడ ఆర్టీసీ డిపో మేనేజర్ రవికుమార్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 23 ప్రజా కలం : ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ జేఏసీ ఆధ్వర్యంలో కార్మికులు తమ డిమాండ్ల సాధన కోసం సమ్మె చేస్తున్న నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యామ్నాయ మార్గాలపై సంబంధిత శాఖ అధికారులు దృష్టి సారించారు. ఈ క్రమంలో కామారెడ్డి జిల్లా బాన్సువాడ ఆర్టీసీ డిపోలో తాత్కాలిక ప్రాతిపాదికన బస్సులు నడిపేందుకు డ్రైవర్లు కావాలని ఆ డిపో మేనేజర్ రవికుమార్ ప్రకటనలో కోరారు. హెవీ వెహికల్ లైసెన్స్ కలిగి ఉండి, అనుభవం ఉన్నవారు అర్హులు అన్నారు. వారికి ప్రతిరోజు వెయ్యి రూపాయలు వేతనం ఇవ్వడం జరుగుతుంద న్నారు. ఆసక్తి గల వారు పూర్తి వివరాల కోసం 9959226020 నెంబర్ లో సంప్రదించాలని ఆయన సూచించారు.

## బికేఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రాలు ఏర్పాటు.

ప్రజాకలం/కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) 291, 293, 294, 295 డివిజన్ లోని, షాపూర్ నగర్, సూరారం, గండిమైసమ్మ, బౌరంపేట డివిజన్లలో యువ నాయకులు కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రోటోకాల్ కో ఆర్డినేషన్ వైస్ చైర్మన్ బొంగునూరి కిషోర్ రెడ్డి తమ బికేఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం చలివేంద్రాలు ఫౌండేషన్ సభ్యులు ఏర్పాటు చేశారు. వేసవికాలం కావడంతో ప్రజలు త్రాగడానికి రోడ్డున వెళ్ళే ప్రజలకి దాహం తీర్చే విధంగా చలివేంద్రాలు ఏర్పాటు చేశారు. సూరారం పోలీస్ స్టేషన్ సిఐ సుధీర్ కృష్ణ చేతుల మీదుగా చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈకార్యక్రమంలో



కాంగ్రెస్ నాయకులు, బికేఆర్ ఫౌండేషన్ సభ్యులు, బెంబిడి హనుమంత్ రెడ్డి, దర్శన్ యాదవ్, నరసింహ రెడ్డి, మహేందర్ రెడ్డి, సురేందర్ రెడ్డి, బొబ్బల నరసింహ రెడ్డి, గజానంద్, మహేష్, కార్తీక్ రెడ్డి, బాబన్ నదీం, విక్రాంత్, అరుణ్ రెడ్డి, గంట శివారెడ్డి, రమేష్, జగదీష్, జగన్, తిరుపతి రెడ్డి, బొంగునూరి భరత్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జిఎస్ ఆర్ కన్వెన్షన్ హాల్ ప్రారంభం

వలిగొండ ఏప్రిల్ 23 ప్రజాకలం:వలిగొండ మండలం దాసిరెడ్డిగూడెం, రెడ్లరేపాక గ్రామాల మధ్య మార్గంలో నూతనంగా జి ఎస్ ఆర్ కన్వెన్షన్ హాల్ ప్రారంభమైంది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి హాజరయ్యారు.



ఈ ఫంక్షన్ హాల్ ఈ ప్రాంత ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.. మధ్యతరగతి కుటుంబాల ఆర్థిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని,అందుబాటు ధరల్లోనే అన్ని సకల సౌకర్యాలతో ఈ ఫంక్షన్ హాల్‌ను ఏర్పాటు చేయడం విశేషమని. ఈ సందర్భంగా నిర్వాహకులు కందడి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ "ప్రతి కుటుంబం తమ శుభకార్యాలను ఆర్థిక భారం లేకుండా ఘనంగా నిర్వహించుకోవాలనే ఉద్దేశంతో జిఎస్ ఆర్ (ఎసి) కన్వెన్షన్ హాల్‌ను ప్రారంభించి నట్లు తెలిపారు.. వివాహాలు, నిశ్చితార్థాలు,పుట్టినరోజులు, శుభకార్యాలు,సాంస్కృతిక కార్యక్రమాలు వంటి అన్ని వేడుకలకు తగిన సదుపాయాలతో, పరిశుభ్రమైన వాతావరణంలో,తక్కువ ధరల్లో సేవలు అందించడమే మా లక్ష్యం"అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మొగుళ్ల శ్రీనివాస్,మండల బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తుమ్మల వెంకటరెడ్డి,డా. ర్యాకల శ్రీనివాస్,జనగాం పాండు,రాపోలు గోపి, కొమురెల్లి సంజీవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పోటీల సందడిలో తంగళ్లపల్లి మైనార్టీ విద్యాసంస్థలు

రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 23 (ప్రజా కలం ప్రతినిధి): తంగళ్లపల్లి మండలంలోని మైనార్టీ విద్యాసంస్థల్లో ప్రజాపాలన––ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న సంక్షేమ వారోత్సవాలు ఉత్సాహంగా కొనసాగుతున్నాయి. విద్యార్థుల ప్రతిభను వెలికితీయడమే లక్ష్యంగా గురువారం పలు పోటీలు నిర్వహించారు. మైనార్టీ రెసిడెన్షియల్ బాలికల పాఠశాలలో చిత్రలేఖనం, క్విజ్, వాదప్రతివాద పోటీలను నిర్వహించగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రతిభ చాటుకున్న విజేతలకు మైనార్టీ ఉర్దూ అధికారి ఐషా తలత్, ప్రిన్సిపల్ ఉరూసా ఫాతిమా బహుమతులు అందజేసి అభినందించారు. ఇటీవల ఇంటర్మీడియట్ పరీక్షల్లో ఉత్తీర్ణులైన విద్యార్థుల తల్లిదండ్రులను ఘనంగా సన్మానించడం విశేషంగా నిలిచింది. విద్యార్థుల విజయాల్లో తల్లిదండ్రుల పాత్రను గుర్తిస్తూ వారిని గౌరవించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఉరూసా ఫాతిమా, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.



## వాసవి మాత జయంతిని రాష్ట్ర పండుగల జాబితాలో చేర్చడం అభినందనీయం

### - ఎల్లారెడ్డి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు సిద్ధి శ్రీధర్ గుప్తా

కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 23 ప్రజా కలం : తెలంగాణ రాష్ట్ర



ప్రభుత్వం వాసవి మాత జయంతిని రాష్ట్ర పండుగల జాబితాలో చేర్చినందుకు ఎల్లారెడ్డి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు, స్థానిక మున్సిపల్ ఎనిమిదో వార్డు స్వతంత్ర కౌన్సిలర్ సిద్ధి శ్రీధర్ గుప్తా హర్షం వ్యక్తం చేయడంతో పాటు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ మేరకు ఆయన గురువారం విడుదల చేసిన ఓ ప్రకటనలో మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, క్యాబినెట్ మంత్రులకు కృతజ్ఞతలు తెలిపారు. ఆర్య వైశ్యుల ఆరాధ్య దైవమైన శ్రీ వాసవి మాత జయంతి వేడుకలను ప్రభుత్వం రాష్ట్ర పండుగ గా గుర్తించడం అభినందనీయం అన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 23 ప్రజా కలం : కామారెడ్డి జిల్లా లింగంపేట మండలంలోని అయ్యపల్లి గ్రామ వరి ధాన్యం కొనుగోలు



కేంద్రాన్ని గురువారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన కొనుగోలు కేంద్రంలో ఉన్న రైతులతో మాట్లాడి ధాన్యంలో తేమశాతం, దాన్యం తూకం, గన్ని బ్యాగుల లభ్యత, లారీల రాకపోకలు వంటి అంశాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వరి ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలన్నారు. ఆయన వెంట ఆయా శాఖల అధికారులు సిబ్బంది ఉన్నారు.

## పోచారం ప్రాజెక్ట్ ను పరిశీలించిన సిడిఎస్ఈఓ నిపుణుల బృందం..

కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 23 ప్రజా కలం : కామారెడ్డి జిల్లా నాగిరెడ్డిపేట మండలంలోని చారిత్రాత్మక పోచారం ప్రాజెక్ట్?ను సీడీఎస్ఈవో బృందం గురువారం పరిశీలించింది. ఉదయమే ప్రాజెక్ట్?కు



చేరుకున్న అధికారులు ప్రాజెక్టు కట్ట, అలుగు పరిసరాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. డ్యాం సేఫ్టీ యాక్ట్ ప్రకారం డిసెంబర్ 2026 గడువు కంటే ముందే సమగ్ర డ్యామ్ భద్రత మూల్యాంకనాలను పూర్తి చేయడానికి నిపుణుల బృందం సభ్యులు తనిఖీలు చేశారు. ప్రాజెక్ట్? కట్ట భద్రతను పరిశీలించడంతో పాటు, ఆనకట్టకు అవసరమైన మరమ్మతులు, సేఫ్టీ పనులపై పూర్తి నివేదికను ప్రభుత్వానికి అందిస్తామని నిపుణుల బృందం తెలిపినట్లు ఇరిగేషన్ ఈ ఈ వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీడీఎస్ఈవో నిపుణులు విజయ్ దేశాయ్, మురళీధర్, భవానీ రామ్ శంకర్, సత్యనారాయణ, ఎస్ఈ యశశ్వని, ఏ ఈ అక్షయ్, తదితరులు పాల్గొన్నారు.

## గాంధారిలో క్రీడా ప్రాంగణాన్ని ప్రారంభించిన ఎంపీ సురేష్ షెట్కార్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 23 ప్రజా కలం : కామారెడ్డి జిల్లా గాంధారి పట్టణంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వెనకాల గాంధారి యువత కలిసి కట్టుగా ఎంతో శ్రమించి ఏర్పాటు చేసుకున్న క్రీడా ప్రాంగణాన్ని గురువారం జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..నేటి యువత క్రీడా ప్రాంగణంలో తక్కువ ఫోన్ లలో ఎక్కువ గడుపుతున్నారన్నారు. ఇలాంటి తరుణంలో గాంధారి యువత తల కొంత డబ్బులు జమ చేసుకుని అద్భుతమైన క్రీడ ప్రాంగణాన్ని ఏర్పాటు చేసుకోవడం అభినందించ వలసిన విషయమన్నారు. రాష్ట్ర యువతకు వీరు ఆదర్శనీయమని కొనియాడారు. యువత మత్తు,జూదం, వగైరా లాంటి వ్యసనాలకు బానిస కాకుండా క్రీడలలో పాల్గొంటూ బంగారు భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలని సూచించారు. గాంధారి యువతకు నా వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## బాన్స్ వాడ సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట ఆర్టీసీ కార్మికుల ఆందోళన

### - సంపూర్ణ మద్దతు ప్రకటించిన బీఆర్ఎస్, బిజెపి, సిపిఐ, ఏఐటీయూసీ

### - సమస్యల పరిష్కారం కోరుతూ సబ్ కలెక్టర్ కు వినతిపత్రం అందజేత

కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 23 ప్రజా కలం : తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఆర్టీసీ కార్మికులు కామారెడ్డి జిల్లా బాన్సువాడ సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు గురువారం ధర్నా నిర్వహించారు. వీరి ధర్నాకు బిజెపి, బీఆర్ఎస్, సీపీఐ, ఏఐటియూసి నాయకులు తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. అంతకు ముందు ఎండలో ఆర్టీసీ డిపో నుండి సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు కార్మికులు ర్యాలీ నిర్వహించారు. తమ న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని నినాదాలు చేశారు. అనంతరం సబ్ కలెక్టర్ కిరణ్మయికి తమ సమస్యలు, డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు.
ఆర్టీసీ డిపో వద్ద సమ్మె చేస్తున్న కార్మికుల వద్దకు వెళ్ళిన ఆయా పార్టీల నాయకులు వారికి సంఘీభావం ప్రకటించి మాట్లాడుతూ... ఆర్టీసీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను తక్షణమే ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పోలీసుల చేత ఆర్టీసీ కార్మికుల సమ్మెను నిర్వీర్యం చేసే కుట్ర సరికాదన్నారు. ప్రజల పట్ల ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో



బిజెపి, బీఆర్ఎస్, సీపీఐ, ఏఐటియూసి నాయకులు గంగారెడ్డి, శంకర్ గౌడ్, శ్రీనివాస్, అంజిరెడ్డి, జుబేర్, అక్బర్, రాములు, శంకర్, సతీష్, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.



## కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి కృపా కటాక్షాలు భక్తులందరిపై సంపూర్ణంగా ఉండాలి

### : బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

ప్రజాకలం/కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) 127 - రంగారెడ్డినగర్ డివిజన్ ఆదర్శ నగర్ లోని శ్రీశ్రీశ్రీ అలర్మేల్ మంగా పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం 28వ వార్షిక బ్రహ్మోత్సవ వేడుకలకు బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి కృపా కటాక్షాలు భక్తులందరిపై సంపూర్ణంగా ఉండాలన్నారు. ఈకార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ఎర్వ శంకరయ్య, నాయకులు చంద్రశేఖర్, నాగభూషణం, రవికుమార్, ఎర్వ సాయికిరణ్ (బంటి), శ్రీను, శివలాల్, జల్దా లక్ష్మీనాథ్, ఓంకార్ రెడ్డి, క్రాంతి యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

### భారతదేశ ప్రాజెక్టుల ఆర్థిక వ్యవస్థ డిజిటల్ బాట పడుతూ

# ఇక అన్నింటినీ మార్చబోతోంది

### -శుభాంకర్ భట్టాచార్య, పార్ట్‌నర్, ఫౌండమెంటల్

ఆధునిక ఆర్థిక చరిత్రలో ఎక్కువ భాగం, నిర్మాణ రంగం ప్రపంచంలోని అతిపెద్ద పరిశ్రమలలో ఒకటిగా ఉంది; అయితే విరుద్ధంగా చూస్తే, ఇది డిజిటలైజేషన్ అత్యల్పంగా జరిగిన రంగాలలో ఒకటిగా నిలిచింది.
ఇది ప్రత్యేకంగా భారతదేశంలో మరింత నిజం. నిర్మాణ మరియు మౌలిక సదుపాయాల రంగం దేశ అభివృద్ధి కథలో కేంద్రస్థానంలో ఉంది. ఇది 5 కోట్లకుపైగా ప్రజలకు ఉపాధిని కల్పిస్తోంది, జిడిపిలో 10% కంటే ఎక్కువ వాటాను కలిగి ఉంది, అలాగే ఆర్థిక అభివృద్ధికి ఆధారంగా నిలిచే రహదారులు, ఇంధన వ్యవస్థలు, లాజిస్టిక్స్ మౌలిక సదుపాయాలు మరియు నగరాల నిర్మాణానికి బాధ్యత వహిస్తోంది.
అయితే, దాని విస్తృతి మరియు వ్యూహాత్మక ప్రాముఖ్యత ఉన్నప్పటికీ, ఈ పరిశ్రమ చారిత్రకంగా మానవ ఆధారిత వర్క్‌ఫ్లోలు, విభజిత సరఫరా శృంఖలాలు మరియు సమన్వయ సమస్యలతోనే నిర్వచించబడింది---మూడు దశాబ్దాల క్రితం ప్రాజెక్ట్ మేనేజర్లకు కూడా సుపరిచితంగా అనిపించే పరిస్థితులే ఇవి.
ఫలితం ఊహించదగినదే. ఆలస్యాలు పెరుగుతాయి, ఖర్చులు అధికమవుతాయి మరియు ఉత్పాదకత మాత్రం పట్టుదలగా తక్కువ స్థాయిలోనే కొనసాగుతుంది.
ఇది అన్నీ నిర్మాణ రంగం ఇన్నోవేషన్‌కు ప్రతిఘటించే స్వభావం వల్ల కాదు. బదులుగా, ఈ పరిశ్రమ నిర్మాణపరంగా అత్యంత సంక్లిష్టమైనది. ప్రతి ప్రాజెక్ట్ అనేది తాత్కాలిక సంస్థలా ఉండి, వందలాది స్టేక్‌హోల్డర్లను కలిగి ఉంటుంది: డెవలపర్లు, కాంట్రాక్టర్లు, సబ్‌కాంట్రాక్టర్లు, పరికరాల సరఫరాదారులు, ఇంజినీర్లు, ఆర్కిటెక్టులు, లాజిస్టిక్స్ ప్రొవైడర్లు మరియు నియంత్రణ సంస్థలు. ఈ మొత్తం వ్యవస్థను సమన్వయం చేయడం అత్యంత క్లిష్టమైన పని. చరిత్రలో చూస్తే, ఈ సంక్లిష్టతను డిజిటల్‌గా నిర్వహించడానికి అవసరమైన సాధనాలు అప్పట్లో అందుబాటులోనే లేవు.
అది ఇప్పుడు మారుతోంది.
ఫౌండమెంటల్‌లో మేము ప్రాజెక్ట్ ఎకానమీని రూపాంతరం చెందిస్తున్న కంపెనీలపై గ్లోబల్ స్థాయిలో దృష్టి సారిస్తున్నాము. నేడు భారతదేశంలో మేము చూస్తున్నది ప్రత్యేకంగా ఉత్సాహకరంగా ఉంది. ఎంట్రప్రెన్యూర్లు ఇకపై "నిర్మాణ రంగాన్ని డిజిటలైజ్ చేయడం" అనే సారాంశాత్మక భావనను మాత్రమే లక్ష్యంగా పెట్టుకోవడం లేదు. దాని బదులుగా, వారు ప్రాజెక్ట్ డెలివరీలోని కేంద్రభాగంలో ఉన్న నిర్దిష్ట ఆపరేషనల్ సమస్యలను పరిష్కరించడంపై దృష్టి పెడుతున్నారు.
నిర్మాణ రంగంలో అత్యంత విభజితంగా మరియు అప్రభావవంతంగా ఉన్న పొరల్లో ఒకటైన ప్రొక్యూర్‌మెంట్ మరియు సరఫరా శృంఖలాలను పరిశీలిస్తే, పరిస్థితి స్పష్టమవుతుంది. ఇన్ఫ్రా.మార్కెట్, మెటల్ బుక్ మరియు బ్రిక్ అండ్ బోల్ట్ వంటి ప్లాట్‌ఫార్ములు డిమాండ్‌ను సమీకరించడం, మెటీరియల్స్‌ను ప్రమాణీకరించడం, అలాగే లాజిస్టిక్స్ మరియు ఫైనాన్సింగ్‌ను ఒకే వ్యవస్థలో ఏకీకృతం చేయడం వంటి పనులను చేస్తున్నారు. ఇంతకు ముందు అస్పష్టంగా, సంబంధాల ఆధారంగా నడిచే సోర్సింగ్ ప్రక్రియ ఇప్పుడు ముందస్తుగా అంచనా వేయగలిగే, డేటా ఆధారిత వ్యవస్థగా మారుతోంది. దీని ప్రత్యక్ష ప్రభావం ఖర్చులు, టైమ్‌లైన్లు మరియు వర్కింగ్ క్యాపిటల్ సామర్థ్యంపై స్పష్టంగా కనిపిస్తోంది. మరికొన్ని కంపెనీలు సెన్సార్లు, రోబోట్లు, యంత్రాలు మరియు కంప్యూటర్ విజన్‌ను ఉపయోగించి నేరుగా పని ప్రదేశం నుంచే పరికరాల వినియోగం, ప్రాజెక్ట్ పురోగతి మరియు శ్రామిక ఉత్పాదకతను పర్యవేక్షించే డేటా వ్యవస్థలను రూపొందిస్తున్నాయి. ఉదాహరణకు, కన్‌స్ట్రక్షన్ రోబోటిక్స్ కంపెనీల పెరుగుతున్న సమూహం---ఇది ఐదేళ్ల క్రితం భారతదేశంలో విస్తృత స్థాయిలో స్వీకరణ పొందుతుందని నేను ఊహించలేని రంగం---ఇప్పుడు గణనీయమైన ట్రాక్షన్‌ను పొందుతోంది. ఇవి లాభదాయకమైన ఆర్థిక మోడళ్ల కారణంగా తమ బ్యాలెన్స్ షీట్‌ను అప్పు ద్వారా వినియోగించుకునే స్థాయికి కూడా చేరుకున్నాయి. ఇదే భారతదేశంలోని కన్‌స్ట్రక్షన్-టెక్ పరిస్థితి!
ఈ ఆవిష్కరణలు ఒక్కొక్కటిగా చూస్తే చిన్న చిన్న మెరుగుదలలుగా అనిపించవచ్చు, కానీ కలిపి పరిశీలిస్తే ఇవి మరింత పెద్ద మార్పును సూచిస్తున్నాయి: మౌలిక సదుపాయాల అభివృద్ధికి ఒక టెక్నాలజీ లేయర్ ఉద్భవం.
మరియు ఈ సమయం మరింత కీలకంగా ఉండలేదు.
భారతదేశం తన ఆధునిక చరిత్రలోనే అతిపెద్ద మౌలిక సదుపాయాల నిర్మాణ దశలోకి ప్రవేశిస్తోంది. హైవేలు, ఫ్రైట్ కారిడార్లు, పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టులు, విమానాశ్రయాలు, లాజిస్టిక్స్ పార్కులు, డేటా సెంటర్లు మరియు పట్టణ మౌలిక సదుపాయాలు, ఇవన్నీ ఇప్పటివరకు లేని స్థాయిలో అభివృద్ధి చెందుతున్నాయి. ప్రభుత్వ పెట్టుబడులు వేగంగా పెరుగుతున్నాయి, అలాగే ప్రైవేట్ మూలధనం కూడా మౌలిక సదుపాయాల ఆస్తుల వైపు మరింతగా ప్రవహిస్తోంది.
కానీ కేవలం మూలధనం మాత్రమే మౌలిక సదుపాయాలను సమర్థవంతంగా నిర్మించదు. అసలు కీలకం అమలుపరచడం.
ఇక్కడే సాంకేతికత నిర్ణయాత్మక పాత్రను పోషిస్తుంది. భారతదేశం రాబోయే రెండు దశాబ్దాల మౌలిక సదుపాయాలను పూర్తిగా సంప్రదాయ ప్రక్రియలతోనే అందించడానికి ప్రయత్నిస్తే, ఆ వ్యవస్థ సంక్లిష్టత భారంతో ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉంది. అయితే డిజిటల్ సాధనాలు ప్రాజెక్ట్ జీవితచక్రం మొత్తం---డిజైన్ మరియు ప్లానింగ్ నుండి ప్రొక్యూర్‌మెంట్, అమలు మరియు ఆస్తి నిర్వహణ వరకు---లో అంతర్నిర్మితమైతే, ఉత్పాదకతలో వచ్చే లాభాలు అసాధారణ స్థాయిలో ఉండవచ్చు.
చైనా ఒక బోధనీయమైన సమాంతర ఉదాహరణను అందిస్తుంది. గత ముప్పై సంవత్సరాల్లో చైనా మానవ చరిత్రలోనే అత్యంత అద్భుతమైన మౌలిక సదుపాయాల విస్తరణలను సాధించింది. పెట్టుబడుల పరిమాణంపై ఎక్కువ దృష్టి పడినా, అంతే ముఖ్యమైన అంశం ప్రాజెక్ట్ డెలివరీని పరిశ్రమీకరించడం కూడా. పెద్ద కాంట్రాక్టర్లు అధునాతన ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్ వ్యవస్థలను, సమగ్ర సరఫరా శృంఖలాలను స్వీకరించి, క్రమంగా డిజిటల్ నిర్మాణ ప్రక్రియలను కూడా అమలు చేశారు. దీని ఫలితంగా మౌలిక సదుపాయాల అభివృద్ధి ఒక వ్యవస్థీకృత ప్రక్రియగా మారింది.
భారతదేశ నిర్మాణ వ్యవస్థ మరింత విభజితంగా మరియు ఎంట్రప్రెన్యూరియల్ స్వభావంతో ఉండటం వల్ల భిన్నమైన సవాళు ఉన్నప్పటికీ, అదే సమయంలో అపారమైన అవకాశాలను కూడా సృష్టిస్తోంది. కొన్ని భారీ ప్రభుత్వ మద్దతు కలిగిన కాంట్రాక్టర్లు పై నుంచి డిజిటలైజేషన్‌ను నడిపించడానికి బదులుగా, భారతదేశంలో టెక్నాలజీ స్టార్టప్‌లు కింద నుంచి పైకి విధానంలో పరిశ్రమకు డిజిటల్ వెన్నెముకను నిర్మిస్తున్నాయి.
ఇది కేవలం నిర్మాణ రంగ ఉత్పాదకతకే కాకుండా, విస్తృత ఆర్థిక వ్యవస్థపై కూడా ప్రభావం చూపే అంశం.
మౌలిక సదుపాయాలు ఒక ఫోర్స్ మల్టిప్లయర్‌గా పనిచేస్తాయి. ప్రాజెక్టులు వేగంగా మరియు సమర్థవంతంగా పూర్తయినప్పుడు ఆర్థిక ఫలితాలు సమీకృతంగా పెరుగుతాయి. లాజిస్టిక్స్ ఖర్చులు తగ్గుతాయి, ఇంధన వ్యవస్థలు మరింత విశ్వసనీయంగా మారుతాయి, పట్టణ మౌలిక సదుపాయాలు అధిక ఉత్పాదకతకు



దోహదం చేస్తాయి. మొత్తం ప్రాంతీయ ఆర్థిక వ్యవస్థలు మరింత అనుసంధానమవుతాయి.
దీనికి విరుద్ధంగా చూస్తే, మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు ఆలస్యాలు, ఖర్చుల అధిక వ్యయం లేదా సమన్వయ లోపాల బారిన పడినప్పుడు, ఆ ఆర్థిక భారం కేవలం నిర్మాణ రంగానికే పరిమితం కాకుండా చాలా దూరం వరకు ప్రతిధ్వనిస్తుంది.
వ్యతిరేకంగా చూస్తే, మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు ఆలస్యాలు, ఖర్చుల అధిక వ్యయం లేదా సమన్వయ లోపాల బారిన పడినప్పుడు, ఆ ఆర్థిక భారం కేవలం నిర్మాణ రంగానికే పరిమితం కాకుండా చాలా దూరం వరకు ప్రతిధ్వనిస్తుంది.
అవకాశం అపారమైనది. ప్రపంచవ్యాప్తంగా నిర్మాణ రంగం సుమారు వి10 ట్రిలియన్ విలువైన పరిశ్రమగా ఉంది. అయినప్పటికీ, తయారీ, ఫైనాన్స్ లేదా లాజిస్టిక్స్ వంటి రంగాలతో పోలిస్తే ఇందులో టెక్నాలజీ వినియోగం ఇంకా చాలా తక్కువగా ఉంది. దీని అర్థం ఏమిటంటే, స్వల్ప స్థాయి ఉత్పాదకత మెరుగుదలలు కూడా అపారమైన విలువను విడుదల చేయగలవు. రాబోయే దశాబ్దంలో అనేక నిర్మాణాత్మక మార్పులు చోటుచేసుకునే అవకాశం ఉంది.
రాబోయే దశాబ్దంలో మనం అనేక నిర్మాణాత్మక మార్పులను చూడబోతున్నాము. ప్రాజెక్ట్ అమలు మరింత డేటా ఆధారితంగా మారుతుంది, సైట్ల అంతటా రియల్-టైమ్ ఆపరేషనల్ విజిబిలిటీ పెరుగుతుంది. సరఫరా శృంఖలాలు మరింత సమగ్రంగా మరియు పారదర్శకంగా మారతాయి. ఆటోమేషన్ మరియు రోబోటిక్స్ శ్రమాధారిత కార్యకలాపాలను క్రమంగా బలోపేతం చేస్తాయి. అలాగే డిజిటల్ ప్లాట్‌ఫార్ములు మౌలిక సదుపాయాల అభివృద్ధిలో పాల్గొనే సంక్లిష్టమైన స్టేక్‌హోల్డర్ల వ్యవస్థను సమన్వయం చేస్తాయి. సంక్షిప్తంగా చెప్పాలంటే, ప్రాజెక్ట్ ఎకానమీ ఇతర ఆధునిక పరిశ్రమల మాదిరిగా నెట్‌వర్క్ ఆధారితంగా, డేటా సమృద్ధిగా ఉండేలా మరియు మరింత ఉత్పాదకతతో రూపాంతరం చెందడం ప్రారంభిస్తుంది. భారతదేశం ఈ మార్పుకు నాయకత్వం వహించడానికి అవసరమైన అన్ని అంశాలను కలిగి ఉంది: అపారమైన మౌలిక సదుపాయాల డిమాండ్, బలమైన ఇంజనీరింగ్ ప్రతిభా వనరులు, అలాగే నిర్మిత ప్రపంచం కోసం టెక్నాలజీని అభివృద్ధి చేస్తున్న వేగంగా పెరుగుతున్న ఎంట్రప్రెన్యూర్ల ఎకోసిస్టమ్.
ఇప్పుడు ఉన్న సవాలు ఏమిటంటే, ఈ సాంకేతికతలు అంచుల నుంచి ప్రధాన ప్రవాహంలోకి రావడం నిర్ధారించడమే.
ఎందుకంటే రాబోయే ఇరవై ఏళ్లలో భారతదేశం నిర్మించే మౌలిక సదుపాయాలు దేశ ఆర్థిక దిశను తరతరాల పాటు ప్రభావితం చేస్తాయి. వాటిని సమర్థవంతంగా, తెలివిగా మరియు భారీ స్థాయిలో అమలు చేయడం ఒక కీలక అంశంపై ఆధారపడి ఉంటుంది: ప్రాజెక్ట్ ఎకానమీని పూర్తిగా డిజిటల్ యుగంలోకి తీసుకురావడం.

# ఎస్టీపీలు లేకుంటే చెరువుల అభివృద్ధి వృథా!




## - మురుగును ఆపకుంటే మళ్లీ కలుషితమే
## - చెరువుల పునరుద్ధరణలో రాజీపడే ప్రసక్తే లేదన్న హైడ్రా కమిషనర్.

హైదరాబాద్, ఏప్రిల్ 23 (ప్రజా కలం ప్రతినిధి): చెరువులను కోట్లాది రూపాయల వ్యయప్రయాసలతో పునరుద్ధరిస్తున్నామని, అయితే ఈ పనులు పూర్తయ్యే నరికి మురుగునీటి శుద్ధి కేంద్రాలు (ఎస్టీపీలు) కూడా తప్పనిసరిగా సిద్ధం కావాలని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ అధికారులను ఆదేశించారు. అప్పుడే చెరువుల పునరుద్ధరణకు నిజమైన ప్రయోజనం చేకూరుతుందని ఆయన స్పష్టం చేశారు. హైడ్రా రెండో విడత కింద నగరవ్యాప్తంగా చేపట్టిన 14 చెరువుల పునరుద్ధరణలో భాగంగా గురువారం ఆయన రాజేంద్రనగర్ మండలంలోని ఇబ్రహీంబాగ్ చెరువును సందర్శించి, పనులు జరుగుతున్న తీరును క్షేత్రస్థాయిలో పరిశీలించారు.



**పూడికతీత, ఎస్టీపీల ప్రాధాన్యత**

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. చెరువులో పూడిక ఏమాత్రం లేకుండా పూర్తిగా తొలగించాలని, అప్పుడే దుర్గంధం పోవడంతో పాటు పరిసరాల్లో భూగర్భ జలాలు పెరుగుతాయని సూచించారు. పునరుద్ధరణ పూర్తయ్యే సమయానికి ఎస్టీపీలు సిద్ధం కాకపోతే, మళ్లీ మురుగునీరు చేరి జలాలు కలుషితమయ్యే ప్రమాదం ఉందంటూ హెచ్చరించారు. చెరువు పైభాగంలో 56 ఎంఎల్డీ సామర్థ్యంతో జలమండలి నిర్మిస్తున్న ఎస్టీపీల పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఎస్టీపీల నుంచి వచ్చే నీటిని నేరుగా కాకుండా, ముందుగా సెడిమెంటేషన్ పాండ్‌లోకి తరలించి, అక్కడి నుంచి ప్రధాన చెరువులోకి చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

**ఆక్రమణల తొలగింపు.. శాస్త్రీయంగా అభివృద్ధి**

సుమారు వంద ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఇబ్రహీం చెరువు ఎఫ్‌టీఎల్ (ఖీూ) పరిధిలోని ఆక్రమణలను హైడ్రా ఇప్పటికే తొలగించిందని, ఆయా ప్రాంతాలను చెరువు అభివృద్ధి పరిధిలోకి తీసుకురావాలని కమిషనర్ సూచించారు. ఇన్‌లెట్లు, ఔట్‌లెట్ల నిర్మాణంలో శాస్త్రీయ పద్ధతులను పాటించాలని, వరద ఎక్కువగా వచ్చినప్పుడే చెరువులోకి నీరు చేరేలా, మిగతా సమయంలో మురుగునీరు కిందకు వెళ్లిపోయేలా ఏర్పాట్లు చేయాలన్నారు. 29.53 చదరపు కిలోమీటర్ల పరిధి నుంచి వరద నీరు ఈ చెరువుకు చేరుతుందని, నిండిన తర్వాత ఆ నీరు నేరుగా మూసీ నదిలో కలుస్తుందని ఆయన వివరించారు. అన్ని వయసుల ప్రజలు సేదదీరేలా ఇతర చెరువుల తరహాలో దీని చుట్టూ పాత్‌వేలు, సుందరీకరణ పనులు చేపట్టాలన్నారు.

**కుడికుంట చెరువు సందర్శన**

అంతకుముందు కొండాపూర్‌లో జలసంరక్షణకు కృషి చేస్తున్న సాహే (సొసైటీ ఫర్ అడ్వాన్స్‌మెంట్ ఆఫ్ హ్యూమన్ ఎండీవర్), 'ది రైన్ వాటర్ ప్రాజెక్టు' సంస్థల ఆధ్వర్యంలో అభివృద్ధి చేసిన కుడికుంట చెరువును హైడ్రా కమిషనర్ సందర్శించారు. చెరువు పరిధిలోకి వచ్చే 275 గజాల స్థలాన్ని పరిరక్షించి పార్కుగా అభివృద్ధి చేసేందుకు అవకాశం కల్పించాలని ది రైన్ వాటర్ ప్రాజెక్ట్ వ్యవస్థాపకురాలు కల్పనా రమేష్ కమిషనర్‌ను కోరారు. దీనిపై స్పందించిన కమిషనర్.. త్వరలోనే విచారణ జరిపి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. చెరువును కేవలం నీటి వనరుగానే కాకుండా, స్థానికులకు ఒక చక్కటి వాతావరణాన్ని అందించేలా కల్పనారమేష్ చూపిన చొరవను ఆయన ప్రత్యేకంగా అభినం దించారు.



## మహిళా బిల్లు పై నిరసన కార్యక్రమంలో వినాయక నగర్ మహిళలు

మల్కాజిగిరి ఏప్రిల్ 23,(ప్రజా కలం ప్రతినిధి)

మహిళలకు రిజర్వేషన్ కల్పించే బిల్లు విషయంలో కాంగ్రెస్ కూటమి దొంద వైఖరిని నిరసిస్తూ ఇందిరా పార్కు ధర్నా చౌక్ లో నిర్వహించిన కార్యక్రమానికి మల్కాజిగిరి వినాయక నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో మహిళలు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమానికి గురువారం తరలి వెళ్లారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ రాజ్యలక్ష్మి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేసిన నీచ రాజకీయాలకు వ్యతిరేకంగా మహిళల పట్ల కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకంగా ఉందని మహిళా బిల్లును అడ్డుకోవడం చాలా దురదృష్టం అన్నారు. ఈ అంశంపై చేపట్టిన నిరసన కార్యక్రమానికి వినాయక నగర్ నుంచి పెద్ద ఎత్తున మహిళలం తరలి వెళ్లి ఏవీ కాలేజీ నుంచి ఇంద్ర పార్క్ వరకు వెళ్ళావని ఈ కార్యక్రమంలో ఎంపీ ఈటెల రాజేందర్ తో ర్యాలీగా వెళ్లడంతో పాటు నిరసనను పెద్ద ఎత్తున తెలియజేశామని చెప్పారు




## కవిత పార్టీ పేరు
# సర్వోదయ తెలంగాణ?

### - జెండాలో ఎత్తిన పిడికిలి,ఎరుపెక్కనున్న పోరాటం
### - తెలంగాణ తొలి మహిళా సీఎం లక్ష్యం
### - అవరోదాలుప్, అడ్డంకులే.. పూల బాటలు

హైదరాబాద్, ఏప్రిల్ 23: ప్రజా కలం ప్రతినిధి


తెలంగాణ రాజకీయ యవనికపై మరో సంచలనానికి తెరలేవనుంది. ఇన్నాళ్లూ సామాజిక సేవకే పరిమితమైన కల్వకుంట్ల కవిత, తాజాగా ప్రజా సంగ్రామంలోకి అడుగు పెడుతున్నారు. మహిళా శక్తిని తక్కువ అంచనా వేస్తే ఉప్పెనలా విరుచుకుపడతానని హెచ్చరిస్తూ, యుద్ధానికి సిద్ధమైన యోధురాలిలా ఆమె కదనరంగంలో కాలు దువ్వుతున్నారు. ఎత్తిన పిడికిలి దించనని,గమ్యం చేరేవరకు విశ్రమించబోనని స్పష్టం చేస్తూ.. అడ్డంకులను పూలబాటలుగా మార్చుకుంటూ, ధైర్యంగా ఆమె అడుగులు వేస్తున్నారు. కేవలం భావోద్వేగాలతోనే కాకుండా, పక్కా ప్రణాళికతో కొత్త రాజకీయ పార్టీ ఏర్పాటుకు రంగం సిద్ధం చేసుకున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో పార్టీ జెండా, ఎజెండాపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.

**సర్వోదయ తెలంగాణ ఫైనల్**

పార్టీ పేరు విషయంలో కవిత ఆచితూచి అడుగులు వేస్తున్నారు. అందరి ఊహలకు అందకుండా, తెలంగాణ అస్తిత్వం ఉట్టిపడేలా పేరు ఉండాలని ఆమె భావిస్తున్నారు. ప్రధానంగా సర్వోదయ తెలంగాణ అనే పేరు పరిశీలనలో ఉన్నట్లు జాగృతి వర్గాల్లో జోరుగా చర్చ సాగుతోంది. ఒక దశలో పాత జ్ఞాపకాలను నెమరువేస్తూ టీఆర్ఎస్ పేరుపై మొగ్గు చూపినా, వర్తమాన రాజకీయ పరిస్థితుల దృష్ట్యా కొత్త పేరుతోనే ప్రజల్లోకి వెళ్లాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం. అలాగే తెలంగాణ జాగృతి సేవలకు ఎలాంటి ఆటంకం కలగకుండా, సామాజిక సేవను రాజకీయ పోరాటాన్ని వేరువేరుగా ముందుకు తీసుకెళ్లేలా జాగ్రత్తలు తీసుకుంటున్నారు.

**యువత, మహిళలు, రైతుల ఎజెండా**

మహిళలు, యువత, నిరుద్యోగులు, రైతుల సంక్షేమమే పరమావధిగా కవిత తన ఎజెండాను రూపొందించు కున్నారు. రాష్ట్రానికి తొలి మహిళా ముఖ్యమంత్రి కావాలనే బలమైన ఆశయంతో, సరికొత్త రాజకీయ ఒరవడికి ఆమె శ్రీకారం చుడుతున్నారు. క్షేత్రస్థాయిలో ప్రజల మద్దతు ఎలా ఉన్నా, సోషల్ మీడియాలో మాత్రం ఆమెకు ఉన్న ఫాలోయింగ్ ప్రత్యర్థి పార్టీలకు కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. సామాజిక మాధ్యమాల్లో ఉన్న ఈ ఆదరణను ఓట్లుగా మలుచుకుని చరిత్ర సృష్టించాలని ఆమె భావిస్తున్నారు. తెలంగాణ గడ్డపై రాజకీయ పార్టీ పెడుతున్న తొలి మహిళా నేతగా కవిత తీసుకోబోయే ఈ నిర్ణయాన్ని ప్రజలు స్వాగతిస్తే రాష్ట్రానికి తొలి మహిళా ముఖ్యమంత్రి అవుతాని ఆశతో ఉన్నారు. ఓటర్లు ఏ మేరకు కవిత, ఆమె పార్టీని అందరిస్తారో అన్న విషయం పై ఆమె భవిష్యత్తు ఆధార పది ఉన్నది.జనం స్వాగతిస్తే సీఎం అవుతారు లేదంటే జాగృతి పేరుతో సేవలు చేయడం, ప్రజా సమస్యల పై పోరాటం చేయడం ఏదావిదిగా కొనసాగిస్తారా?లేక మరో పార్టీలో చేరుతారా అన్నది కాలవే నిర్ణహించునుంది..






## హైకోర్టు తీర్పు ప్రభుత్వానికి తీవ్ర హెచ్చరిక

- రైతు సంక్షేమ పథకాలను పూర్తి స్థాయిలో అమలు చేయాలి
- ఎవరెన్ని విమర్శలు చేసిన ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేశారు
- తప్పుడు ప్రచారం చేస్తూ లక్షల కోట్ల అవినీతి జరిగిందని చెప్పడం సరైంది కాదు
- ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పాల్గొన్న మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



మహేశ్వరం, ఏప్రిల్ 23,(ప్రజా కలం)

హైకోర్టు తీర్పు ప్రభుత్వానికి తీవ్ర హెచ్చరిక అని మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తీర్పు చెప్పిన గౌరవనీయ హైకోర్టుకు ప్రత్యేకంగా మా ధన్యవాదాలు తెలియజేస్తున్నామని సమాజంలో కొన్ని ప్రభుత్వాలు అధికారం అహంకారంతో వ్యవహరిస్తూ, రాజకీయ ప్రతీకారంతో కేసులు పెడుతున్న ఈ పరిస్థితుల్లో, ఈ తీర్పు వారికి ఒక గట్టి హెచ్చరికగా నిలుస్తుందని కేసీఆర్ ఎలాంటి తప్పు చేయలేదని న్యాయస్థానం విశ్వసించడంతో, మాకు ఉన్న నమ్మకం మరింత బలపడింది. నిజానికి, తెలంగాణ ప్రజలు కూడా ఇదే విషయాన్ని చాలా కాలం క్రితమే అర్థం చేసుకున్నారు. రాజకీయంగా లక్ష్యంగా చేసుకుని కేసులు పెట్టినప్పటికీ, కేసీఆర్ గారు తప్పు చేశారని ఎప్పుడూ ప్రజలు నమ్మలేదు.ఎన్ని విమర్శలు చేసినా, ఎన్ని ఆరోపణలు చేసినా, కేసీఆర్ తెలంగాణ ప్రయోజనాల కోసం కట్టుబడి పనిచేసే నాయకుడని అందరికీ తెలుసు. ముఖ్యంగా రైతుల సంక్షేమం కోసం ఆయన చూపిన శ్రద్ధ ఎంతో విశేషం. ఏ సమావేశం జరిగినా, రైతుల సమస్యలపై గంటల తరబడి చర్చించేవారని అన్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడకముందు ఈ ప్రాంతంపై అనేక అనుమానాలు వ్యక్తమయ్యాయి. కానీ రాష్ట్రం ఏర్పడి, కేసీఆర్ గారు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత తెలంగాణ అభివృద్ధి కొత్త దిశలో సాగింది. ఇది ప్రతి రంగంలో స్పష్టంగా కనిపిస్తుందని ప్రత్యేకంగా కాళేశ్వరం ప్రాజెక్టు గురించి చెప్పుకోవాలి. ఇది సాధారణ ప్రాజెక్టు కాదు, ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులలో ఒకటి. అనేక బ్యారేజీలు, రిజర్వాయర్లు, సొరంగ మార్గాలు, కాలువలు కలిపి నిర్మించిన మహత్తర ప్రాజెక్టు ఇది. రైతులకు నీటిని అందించాలనే సంకల్పంతో దీనిని పూర్తి చేశారు.ఈ ప్రాజెక్టుపై తప్పుడు ప్రచారం చేస్తూ, లక్షల కోట్ల అవినీతి జరిగిందని చెప్పడం సరైంది కాదు. వాస్తవానికి ఇది ఎంతో పెద్ద ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్టు, దాని విస్తీర్ణం, నిర్మాణం, ప్రయోజనాలు చూసినప్పుడు ఖర్చులు సహజంగానే పెద్దవిగా ఉంటాయని ఇప్పటి ప్రభుత్వం ఈ ప్రాజెక్టులపై విమర్శలు చేయడం కన్నా, వాటిని సద్వినియోగం చేసుకుని రైతులకు మరింత మేలు చేయడంపై దృష్టి పెట్టాలి.

ప్రాజెక్టులు కూలిపోవాలని ఆశించడం కాదు, వాటిని బలోపేతం చేయడం ప్రభుత్వ బాధ్యత అని మొత్తానికి, నిన్నటి న్యాయస్థానం తీర్పు నిజానికి న్యాయం గెలిచిన రోజుగా నిలిచింది. ఇది రాజ్యాంగ విలువలను కాపాడే ఒక ముఖ్యమైన సంకేతం అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



Corporate .Office :1-7-511/4, Gemini Colony, Near Pochamma Temple, Zamistanpur, HYDERABAD, TELANGANA, 500020 Cell: 9010972526

Printed, Published and owned by KALAKONDA RAMAKRISHNA, Printed at TEJOMAI PUBLICATION, H.No. 2-24/98/BLN Colony, IDA Uppal Medchal-Malkajgiri, Hyderabad, Telangana-50013
Published from H.No.10-1-7, Bada Bazar, Beside Pothalingaiah Temple, Azam Raod, Nizamabad,TS -503001 TELANGANA - 503001.
Editor: KALAKONDA RAMAKRISHNA, PRGI.No. TELTEL/2010/33275, Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com